31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 07 ఫిబ్రవరి 2026 పేజీలు : 8

## మున్సిపల్ ఎన్నికలకు ముందు నా గొంతు కోశారు..!

- పార్టీ ఫిరాయిస్తే రాళ్లతో కొట్టమని చెప్పింది రేవంత్ రెడ్డే కాదా..
- ఓటు అనే ఆయుధంతో వలసవాదులకు సమాధానం చెప్పాలని ఓటర్లకు విజ్ఞప్తి
- జగిత్యాల ఎన్నికల ప్రచారంలో కన్నీళ్లు పెట్టుకున్న జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 6:** మున్సిపల్ ఎన్నికలకు ముందు తన గొంతు కోశారని, పార్టీ ఫిరాయిస్తే రాళ్లతో కొట్టమని చెప్పింది రేవంత్ రెడ్డి కాదా అని, ఓటు అనే ఆయుధంతో వలసవాదులకు సమాధానం చెప్పాలని ఓటర్లకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి విన్నవించారు. శుక్రవారం పట్టణంలోని 24, 25, 6, 27, 43వ వార్డుల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ బి-ఫాంలు రాకపోవడంతో -2లో



## హుజూరాబాద్ మున్సిపోల్స్‌లో

# నువ్వా..? నేనా?

- నరాలు తెగే ఉత్కంఠ !!
- రక్తి కడుతున్న మున్సిపల్ రాజకీయం
- అభ్యర్థుల్లో.. పైకి ధీమా.. లోపల గుబులు

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజూరాబాద్)**

హుజూరాబాద్లో మున్సిపోల్స్ మునుపెన్నడూ లేనివిధంగా ఉత్కంఠను రేపుతున్నాయి. ఒకవైపు ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రచారం హోరెత్తుతుండగా.. మరోవైపు రాజకీయాలు రంగులు మారుతున్నాయి. నేతలు ఒకపార్టీ నుండి మరోపార్టీకి జంప్ అవుతున్నారు. పట్టణంలో 30 వార్డులుండగా ఈ నెల 11 న పోలింగ్ జరగనుంది. ఇందులో సుమారు 15 వార్డుల్లో తీవ్రమైన పోటీ నెలకొంది. నువ్వా.. నేనా? అన్నట్టుగా పోరు నడుస్తోంది. వ్యూహాలు, ప్రతివ్యూహాలు, ఎత్తులు, పై ఎత్తులతో రాజకీయాలను రక్తి కట్టిస్తున్నారు. అభ్యర్థులంతా ఓటర్లను "మేనేజ్" చేసే పనిలో ఉన్నారు. అన్ని వీధుల్లో, వార్డుల్లో "ఎన్నికల విందులు" జరుగుతున్నాయి. ఎలాగైనా మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని ప్రధాన పార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి. అన్ని వార్డుల్లో అభ్యర్థులను కూడా పోటాపోటీగా ఎంపిక చేసారు. రిజర్వేషన్ల ప్రకారం కొందరు సీనియర్లను, జూనియర్లను, అలాగే కొన్ని చోట్ల యువతను ఎంపిక చేసి టికెట్లు ఇచ్చారు. కొన్ని చోట్ల అభ్యర్థులు పైకి ధీమా గా కనిపిస్తున్నప్పటికీ.. లోలోపల మాత్రం పోటీ గుబులు రేపుతోంది. ప్రచారంలో పైకి నవ్వుతూ కనిపిస్తున్నప్పటికీ లోపల మాత్రం గుండెల్లో రైళ్లు పరిగెడుతు న్నాయి. ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా.. మైక్రో ప్లానింగ్ చేస్తున్నారు. ఇక్కడ ఓట్లు ఉండి ఇతర ప్రాంతాల్లో నివాసముంటున్నవారిని పోలింగ్ రోజు పిలిపించి ప్రయత్నం చేస్తున్నారు.



**జెన్ - జీ కి ఏమైంది?**

1997 నుండి 20212 మధ్య జన్మించిన వారిని "జెన్ - జీ" జనరేషన్ అంటున్న విషయం తెలిసిందే. 18 నుండి 30 ఏళ్ళున్న యువత ఈ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. అయితే.. జెన్ జీ యువత ఈ ఎన్నికల్లో తక్కువగానే పోటీ చేస్తున్నారు. వార్డుల్లో బరిలో ఉన్న యువతకు వీరు ప్రాధాన్యం ఇస్తారా? లేదా? అన్నది తెలియడం లేదు. రాజకీయాలపై వీరు పెద్దగా ఆసక్తిని కలిగిలేనట్లు భావిస్తు న్నారు. అందులోనూ గల్లీ రాజకీయాలపై పూర్తిగా ఆసక్తిని కలిగిలేరు. పోటీలో మధ్యవయస్కులు ఉండడం కూడా దీనికో కారణంగా తెలుస్తోంది. కాగా కొంతమంది ఓట్లు ఇక్కడ ఉన్నప్పటికీ ఉన్నత చదువులు, ఉద్యోగాలపై హైదరాబాద -2లో



## పట్టణాభివృద్ధి, మౌళిక సదుపాయాల

# కల్పనే నా లక్ష్యం

- యావర్ రోడ్డు విస్తరణకు సీఎం రేవంత్ రెడ్డి హామీ
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 6 :** జగిత్యాల, రాయికల్ పట్టణాల అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పనే తన లక్ష్యమని, జగిత్యాల యావర్ రోడ్డు విస్తరణకు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2021లో జగిత్యాల పట్టణంలోని 12 జోన్లను, 121 సర్వే నంబర్లు మార్చామని, యావర్రోడ్డు ప్రక్కన సముదాయాలను రెసిడెన్షియల్, కమ్యూనికేషన్ జోన్ నుండి కమర్షియల్ జోన్గా మార్చామని, దీంతో చట్టబద్ధ అనుమతులు వస్తున్నాయన్నారు. 19998లోనే కోరుట్ల, మెట్పల్లి పట్టణాల్లో రోడ్లు 100 ఫీట్లకు మార్చారని, జగిత్యాలలోని యావరోరోడ్డును -2లో



## ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై

# కఠినంగా వ్యవహరించాలి

- ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల నిర్వహణ
- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 6 :** మున్సిపల్ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేయడం జరుగుతుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవలసిన భద్రతా చర్యలపై -2లో

## బిఆర్ఎస్ అభ్యర్థి వెన్నంపల్లి లావణ్య కిషన్ ప్రచారానికి మంచి స్పందన




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 6 :** మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా హుజరాబాద్ పట్టణంలోని విద్యానగర్ 25వ వార్డులో బి అభ్యర్థి వెన్నంపల్లి లావణ్య కిషన్ ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది. కిషన్ లావణ్య ఇంటింటికి తిరిగి ప్రతిరోజు ప్రచారం నిర్వహిస్తున్నారు.ఇంటింటికి తిరుగుతూ మహిళలను కలుస్తూ తమకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. గతంలో తాము మూడుసార్లు గెలిచి వార్డులో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు.అన్ని వీధుల్లో సిసి రోడ్లు వేసామని, డ్రైనేజీలు నిర్మించామని,మిషన్ భగీరథ ద్వారా నీటి ఎద్దడి లేకుండా చేశామని తెలిపారు. వార్డులో ప్రజలు తమకు అభివృద్ధి పనులకు సహకరించారని,మూడుసార్లు ఆదరించారని వారి రుణం తీర్చుకోలేనిదని అన్నారు.ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డి నాయకత్వంలో తమను మరోసారి గెలిపిస్తే వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.

### పట్టణాభివృద్ధి, మౌళిక సదుపాయాల

## కల్పనే నా లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...** మాజీ మంత్రి జీవన్రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఎందుకు విస్తరించలేదని ప్రశ్నించారు. ట్రాన్సుర్ ఆఫ్ డెవలప్మెంట్ రైట్స్ భూమి కోల్పోతున్న యాజమానులకు టిడిఆర్ ద్వారా నష్టపరిహారం చెల్లిస్తారని, 2023లో 100 ఫీట్లు జివోను టిడిఆర్ అంశాన్ని సీఎం, సీఎం సలహాదారు వేం. నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అధికార పార్టీ అండతో అభివృద్ధి సాధ్యమని, గురువారం గుమ్లాపూర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి యావర్ రోడ్డు, ఇంటిగ్రేడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం, మినీ స్టేడియంకు వాలంతరీ స్థలాన్ని మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గతంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జాప్యానికి జీవన్ రెడ్డి కారణం కాదా అని, ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదన్నారు. యావర్ రోడ్డు విస్తరణకు హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి జగిత్యాల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గట్టు సతీష్, దామోదర్ రావు, గోలి శ్రీనివాస్, సురేందర్, రౌతు గంగాధర్, చెట్పల్లి సుధాకర్, కోల శ్రీనివాస్, గోడిసెల గంగాధర్, బ్రహ్మండభేరి నరేష్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస రావు, ఢిల్లీ రామారావు, బోనగిరి నారాయణ, బోడ్ల జగదీష్, రమణరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు ముందు నా గొంతు కోశారు..!

**మొదటి పేజీ తరువాయి...** స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన కాంగ్రెస్ కార్యకర్తలకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ముందు అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు బి-ఫాంలు ఇవ్వకుండా తన గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ గా ఉన్నప్పుడు పార్టీ ఫిరాయిస్తే వాళ్లను రాళ్లతో కొట్టండని చెప్పారని గుర్తు చేశారు. తాను రాహుల్ గాంధీ చెబుతున్న విధంగా ఏ పార్టీలో గెలిచిన ప్రజాప్రతినిధులు ఆ పార్టీలోనే ఉండాలని చెబుతున్నానని, ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపుపై మాట్లాడటం తాను చేసిన తప్పా అని ప్రశ్నించారు. తన గొంతు కోయాలని చూస్తున్నారని, తన గొంతు కోయాలంటే ముందుగా తన భుజాల్లాంటి అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను దాటిన రావాలన్నారు. జీవన్ రెడ్డి హయాంలో పలు సంక్షేమ పథకాల ఫలాలు పొందిన మహిళలు వాటిని గుర్తు చేస్తూ జీవన్ రెడ్డితో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మీరు బాధపడవద్దని, ఓటుతో వలసవాదులకు సమాధానం చెబుతామని, తమంతా మీ వెంటే ఉంటామని తెలుపగా, జీవన్ రెడ్డి భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు.

# హుజురాబాద్ మున్సిపోల్స్‌లో.. నువ్వా? నేనా?

**మొదటి పేజీ తరువాయి...** లాంటి పట్టణాల్లో, హాస్టళ్లలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ ఉన్న జెన్ జీ యువత మాత్రం మొబైల్స్, గేమ్స్, లాప్ టాప్స్ కు ఎక్కువగా అతుక్కుపోయినట్లు తెలుస్తోంది. ఒకరిద్దరు తప్ప పెద్దగా వారు ప్రచారంలోనూ కనిపించడం లేదు. జెన్ జీ లో స్థానిక ఎన్నికలపై నిర్లిప్తత, నిరాసక్తత స్పష్టంగా కనిపిస్తోంది. యువత దూరంగా ఉండడంతో ప్రచారం కోసం ఎక్కువగా మహిళలనే ఉపయోగిస్తు న్నారు.

**10, 11 తేదీలే కీలకం**

మున్సిపోల్స్ లో 10, 11 తేదీలే కీలకం కానున్నాయి. ఇప్పటికే వార్డుల్లో ప్రధానపార్టీలు మద్యం పంపిణీ చేస్తుండగా.. 10 రాత్రి డబ్బులు పంపిణీ చేసేందుకు ఓటర్లను మేనేజ్ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఒకరిని మించి మరొకరు ఇచ్చేందుకు సన్నద్ధం అవుతున్నారు. కొన్ని వార్డుల్లో "బిగ్ షాట్స్" పోటీ చేస్తుండగా.. అక్కడ డబ్బు, మందు ప్రభావం ఎక్కువగా ఉంటోంది. ఒకవైపు ప్రచారం ఉధృతంగా సాగుతున్నప్పటికీ ఓటరు నాడిని మాత్రం పసిగట్టలేకపోతున్నారు. ప్రధాన రాజకీయ పక్షాలు మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం ఉధృతంగా చేస్తుండగా... మరోవైపు ఓటరు నాడి పసిగట్టలేక.. అభ్యర్థులు అనుక్షణం టెన్షన్ కు గురవుతున్నారు.

# మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి





**-ఎన్నికల ప్రక్రియ పై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 6:** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ ఆర్వోలకు, ఏఆర్వోలకు, కౌంటింగ్ అధికారులు, సూపర్వైజర్స్, అసిస్టెంట్ సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ చాలా ముఖ్యమైన అంశమని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. శిక్షణ పొందుతున్న ప్రతి అధికారి ప్రతి చిన్న అంశాన్ని, వారికి కలిగే సందేహాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి అన్నింటి పైన పూర్తి స్థాయిలో అవగాహనా పొందాలన్నారు. ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి మున్సిషల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పనిచేయాలన్నారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్సర్వర్లు, వెబ్ క్యాస్టింగ్ పాత్ర చాలా కీలకమన్నారు. పోలింగ్ కు సంబంధించిన అన్ని రకాల మెటీరియల్ ను, అన్ని రకాల పత్రాలను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లోనే సమకూర్చుకోవాలని ఎలాంటి గ్యాప్ లేకుండా చూసుకోవాలని కోరారు. అలాగే కౌంటింగ్ రోజున కౌంటింగ్ అధికారులు కౌంటింగ్ కొరకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ మరియు కౌంటింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారి రవి కుమార్, టి వో టి లు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై

# కఠినంగా వ్యవహరించాలి

**మొదటి పేజీ తరువాయి...** డీఎస్పీలు, ఇన్ స్పెక్టర్లు, మున్సిపల్ ఎన్నికలు జరగనున్న పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్ఐలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ పాత్ర, ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠిన అమలు, పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టవలసిన భద్రతా ఏర్పాట్లు, క్రిటికల్ మరియు సున్నిత ప్రాంతాల పర్యవేక్షణ, పోలింగ్ రోజు తీసుకోవలసిన ముందస్తు భద్రతా చర్యలు, అలాగే ఓట్ల లెక్కింపు జరిగే కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జగిత్యాల జిల్లావ్యాప్తంగా 5 మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 136 వార్డులకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించబడనున్నాయని, ఇందుకోసం 379 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.అక్రమ మద్యం, నగదు, ఉచితాల పంపిణీ వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సర్ప్రైజ్ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి అధికారి తమ మున్సిపల్ పరిధిలో ఉన్న పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ బందోబస్తు వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలు, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు, అదనపు బలగాల మోహరింపు వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. ఎన్నికల సందర్భంగా గతంలో నేరాలకు పాల్పడిన నేరస్తులు, రౌడీ షీటర్లు, ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచి బైండోవర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, అనిల్ కుమార్, సురేష్, కరుణాకర్, రామ్ నరసింహా రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెను ప్రకారం మధ్యాహ్నం భోజనాన్ని పెట్టాలి

**-ఇబ్రహింపట్నం తాహసిల్దార్ వరప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం పిబ్రవరి (06) :** విధ్యర్ధులకు మెను ప్రకారం మధ్యాహ్నం భోజనాన్ని పెట్టాలని జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం తాహసిల్దార్ వరప్రసాద్ అన్నారు.మండలంలోని తిమ్మపూర్ గ్రామంలోని జిల్లా,మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అదేశాల మేరకు మధ్యాహ్నం భోజనాన్ని తాహసిల్దార్, సర్పంచ్ బస శ్రావణ్‌లు ,కోజన్ కోత్తుర్ గ్రామంలో ఎంపిడిఓ సిహెచ్ గణేష్‌లు పరిశీలించారు.ఈసందర్భంగా తహశీల్దార్ అయనమాట్లాడుతు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు.విద్యార్థులతో కలిసి భోజనంచేసి పాఠశాలలోని మౌలిక వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు,అంగన్వాడీ టిచర్లు, విధ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ

# 19వ వార్డు అభ్యర్థి ఎం.ఏ. నయీం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఫిబ్రవరి 06 :** కోరుట్ల పట్టణంలో జరగనున్న మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.ఏ. నయీం శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలకు సంబంధించిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. 19వ వార్డు అభివృద్ధి కోసం తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.తనకు అమూల్యమైన ఓటు చేతు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అవార్డు ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్లలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఫిబ్రవరి 06 :** కోరుట్ల పట్టణంలో రాబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలనే ఉద్దేశంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మెట్పల్లి డీఎస్పీ రాములు పర్యవేక్షణలో శుక్రవారం కోరుట్ల పట్టణంలోని పలు వార్డులలో ఈ కార్యక్రమం జరిగింది ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సామాన్య ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో ఈ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి నట్లు పోలీసులు తెలిపారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలనే సందేశాన్ని ప్రజలకు చేరవేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు మెట్పల్లి సీఐ అనిల్ కుమార్ కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి ఎస్సై రామచంద్రం మేడిపల్లి ఎస్సై శ్రీధర్‌రెడ్డి కథలాపూర్ ఎస్సై రవికుమార్ మెట్పల్లి ఎస్సై కిరణ్ కుమార్ మల్లాపూర్ ఎస్సై అనిల్ ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్‌తో పాటు సబ్ డివిజనల్ ఫోర్స్‌కు చెందిన సుమారు 70 మంది పోలీసులు పాల్గొన్నారు.



## రగుడు వద్ద ఏర్పాటు చేసిన

# చెక్ పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 06 :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రగుడు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే శు క్రవారం రోజున తనిఖీ చేసి వాహన తనిఖీల రిజిస్టర్లు పరిశీలించరు.చెస్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేయాలన్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# మండల అభివృద్ధికి నిధులు కేటాయించండి

**-మంత్రి శ్రీధర్ బాబుకు సర్పంచ్ రాజగోపాల్ రావు వినతి**



**చురకలు విలేకరి, బీర్పూర్, ఫిబ్రవరి 6 :** బీర్పూర్ మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ తుంగూరు గ్రామ సర్పంచ్ రాజ్తోపాల్ రావు శుక్రవారం మంత్రి శ్రీధర్‌బాబును కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుతో మండలంలోని పలు సమస్యలపై మాట్లాడి చర్చించారు. మండలంలోని పర్యటించాలని సర్పంచ్ అర్ధకోట రాజగోపాల్‌రావు కోరగా, త్వరలోనే మండలంలో పర్యటిస్తానని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చినట్లు సర్పంచ్ రాజగోపాల్‌రావు తెలిపారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు సర్పంచ్ రాజగోపాల్ రావును శాలువాతో సన్మానించారు.

# ఎండపల్లి మండలంలో చిరుత కలకలం..!

**-పొలాల్లో కనిపించిన అడవి జంతువు**

**-రైతుల్లో భయాందోళన**





**చురకలు విలేకరి, ఎండపల్లి, ఫిబ్రవరి 6 :** ఎండపల్లి మండలంలోని అంబారిపేట,కొత్తపేట గ్రామాల శివార్లలో చిరుత సంచరిస్తున్నట్లు గ్రామాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. ఉదయం పూట పంట పొలాలకు నీళ్లు పెట్టేందుకు వెళ్లిన రైతులకు చిరుత కనిపించిందని రైతులు చెబుతున్నారు. రైతులు కేకలు వేయడం తో ఆ అడవి జంతువు సమీపంలోని పొదల్లోకి పరుగు తీసినట్లు సమాచారం.ఈ ఘటనపై సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పాదముద్రలను సేకరించారు.పాదముద్రల సైజ్ ఆధారంగా అది చిరుతనా, హైనానా,లేక అడవి నక్కనా అన్న అంశంపై పరిశీలన జరుపుతున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.ఈ ఘటనతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు.

# జిల్లా రారైస్ మిల్లుల సంఘ అధ్యక్షునిగా ప్రవీణ్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 6 :** జగిత్యాల జిల్లా రా రైస్ మిల్లుల అధ్యక్షునిగా పోచమ్మల ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శు క్రవారం పుల్లూరి నారాయణదాస్ ఆశ్రమంలో జరిగిన రైస్ మిల్లర్ల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా పోచమల్ల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ విజయ్, కోశాధికారిగా నాగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఇరుకుల్లా విక్రమ్, ఆనంతులు శ్రీధర్, జాయింట్ సెక్రటరీగా సురేష్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మల్లారెడ్డి,బట్టు ప్రవీణ్, పెద్ది శ్రీరాములు, ఆనంతుల శ్రీధర్, నాగమల్ల గంగాధర్, పెరుక శ్రీనివాస్, పలువురు మిల్లర్లు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**-విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**





**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 6 :** మల్లాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ బి.ఎస్ లత శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయం లోని పలు రికార్డులతో పాటు బిఎల్ఓ లతో పాటు రెవెన్యూ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు.అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు.విద్యార్థుల కు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల నిర్వాహకులకు సూచించారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి,ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు రాజేష్,అశోక్,రెవెన్యూ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# దేహం మృతం...ఆత్మ అమృతం : భాగవతం చెప్పిన సత్యం

**-జగత్తే జగన్నాథ స్వరూపం: సామవేదం భాగవత తాత్విక సందేశం**



**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్ ...9440595494**

అష్టోత్తర శత భాగవత పురాణ పారాయణప్రవచన పౌరాణికులు కాశిజ్జల రాజేశ్వర శాస్త్రి, శివరామ శాస్త్రి స్మృత్యర్థం కషోజ్జల వంశీయుల ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘం భవన ఆవరణలో శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ నిర్వహించిన "శ్రీమద్భాగవత సప్తాహ కథా జ్ఞాన యజ్ఞం" భక్తి, జ్ఞానం, వైరాగ్య త్రివేణి సంగమంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. భాగవత ప్రవచనం కేవలం పురాణ గాథల వినోదం కాదని, అది జీవన సత్యాలను వెలికితీసే ఆత్మవిద్యా యజ్ఞమని ఈ సప్తాహం స్పష్టంచేసింది. జగత్తు జగన్నాథునికి భిన్నం కాదన్న ఆద్యాత్మిక సూత్రాన్ని కేంద్రంగా చేసుకుని, సృష్టిజీవితంముక్తి మధ్య ఉన్న అంతర్గత సంబంధాన్ని ప్రవచనకర్త విశదీకరించారు. భాగవతం భగవంతుని కథల సమాహారమే కాదు; జీవి తన అసలు స్వరూపాన్ని గుర్తించుకునే దారిదీపం.భాగవతంలోని ఏ ఘట్టమైనా సంపూర్ణ జ్ఞానాన్ని ప్రసాదించగలదన్న భావనను ఆయన అనేక ఉదాహరణల తో వివరించారు.పుణ్యక్షేత్ర సందర్శనం, సత్పురుషుల సాంగత్యం,వారి ద్వారా హరికథా శ్రవణంఈ మూడు ఆధ్యాత్మిక సాధనలో కీలకమని ప్రవచనం ఉద్ఘాటించింది.భగవద్భక్తి పట్ల శ్రద్ధ, ఆసక్తి కలగడం యాదృచ్ఛికం కాదు; అది అనేక జన్మల సుకృత ఫలితమని చెప్పారు. స్థూలసూక్ష్మ శరీరాలు అన్నీ భగవత్ కల్పితమని, పరమ సత్యం ఈశ్వరుడే అన్న అవగాహన బుద్ధి నిశ్చలత్వంతో పుడుతుందని వివరించారు.చిత్తం బుద్ధిలో నిలిచి, బుద్ధి భగవంతునిలో లీనమయ్యే స్థితినే యోగమని పేర్కొన్నారు.సత్‌చిత్‌ఆనంద చైతన్య స్వరూపుడే భగవంతుడు; ఆయన అనుభూతే పరమానందమని ప్రవచనం తాత్వికంగా ప్రతిపాదించింది."అమృతంమృతం ఒకే చోట ఉన్నాయి" అన్న ఉపమానం ద్వారా జీవన విరోధాభాసాన్ని చక్కగా వివరించారు. అమృత స్వరూపుడైన భగవంతుడు మనలోనే ఉన్నప్పటికీ, మృతశరీరానికే అతుక్కుపోయి జీవి తన అసలు లక్ష్యాన్ని మరచిపోతున్నాడని చెప్పారు.ఆత్మస్వరూప జ్ఞానం కలిగితే ఈ మోహం తొలగిపోతుందని, బ్రహ్మాభ్యాసం అంటే బ్రహ్మ తత్వాన్ని తెలుసుకునే ఆనందయాత్ర అని వివరించారు.బ్రహ్మ నుండి నారదుడు, వ్యాసుడు,శుకుడు,సూతుడు వరకూ భాగవత పరంపర సాగడం జ్ఞాన పరంపర యొక్క మహత్తును తెలియజేస్తుందని చెప్పారు.శుక మహర్షి జీవన్ముక్తుడైనా భాగవత కథలను ఎందుకు గ్రహించాడన్న ప్రశ్నకు సమాధానంగా,ఆత్మారాముడైన శుకుడు కూడా భగవత్ కీర్తనలోనే పరమానం దాన్ని అనుభవించాడని వివరించారు. భగవత్ స్ఫురణ కలగడమే మహాదృష్టమని,అది జీవన దిశను మార్చగల శక్తి అని పేర్కొన్నారు. కుంతీదేవి చేసిన ప్రార్థన"నిన్ను గుర్తుచేసే విపత్తులు ఎప్పుడూ రావాలి" అనే భావం భక్తి పరాకాష్ఠను సూచిస్తుందని చెప్పారు.కుంతీ స్థవం జీవికి విపత్తులను కూడా దైవానుగ్రహం గా స్వీకరించే దృక్పథాన్ని నేర్పుతుందని విశ్లేషించారు.భీష్ముడి ఉపదేశాన్ని ప్రస్తావిస్తూ, చిత్తాన్ని బుద్ధిలో, బుద్ధిని భగవంతునిలో నిలిపే సాధన జీవన సార్థకతకు మార్గమని వివరించారు. సృష్టికి కారణం దేవదేవుడే;ఆయన ఎవరిపైన ఆధారపడడు,కానీ అందరికీ ఆధారమవుతాడు అన్న తాత్విక సత్యాన్ని చెప్పారు. ధర్మపాలనలో గోవు రక్షణను ప్రమాణంగా చూపుతూ,ఎవరి పాలనలో గోవు హింసించబడదో అతడే సుపరిపాలకుడని భాగవత దృష్టిని వివరించారు.పరీక్షిత్ మహారాజు కథను విశదీకరిస్తూ, కలి ప్రభావాన్ని నియంత్రించిన ధర్మరాజుగా ఆయనను చిత్రించారు. పుట్టుకతోనే భగవద్భక్తి కలిగినప్పటికీ కాల ప్రభావంతో జరిగిన శృంగి శాప ఘటన జీవికి జాగ్రత్త బోధనగా నిలుస్తుందని చెప్పారు. సమాధి స్థితిలో ఉన్న ఋషిపుత్రుని మెడలో పామును వేయడం ద్వారా పరీక్షిత్తు చేసిన తప్పు,శాపాన్ని స్వీకరించిన తీరు,విమోచనం కోసం కాక ముక్తి కోసం ఉపక్రమించడం ఆయన ఆధ్యాత్మిక పరిపక్వతను తెలియజేస్తుందని వివరించారు.ఏడు రోజుల జీవితంలో పరీక్షిత్తు చేసిన భాగవత శ్రవణం నవవిధ భక్తి మార్గాల సారాంశమని చెప్పారు.శ్రవణం ద్వారా చిత్తశుద్ధి, జ్ఞానోదయం,వైరాగ్యం కలిగి ముక్తి సాధ్యమవుతుందని పరీక్షిత్తు జీవితం నిరూపిస్తుందని వివరించారు. తక్షకుడు కాటు వేయబోయే సమయంలో"తనది కాని శరీరాన్నే కాటు వేస్తున్నాడు"అన్న భావం ఆత్మదేహ భేద జ్ఞానాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. భాగవతాన్ని సంపూర్ణంగా శ్రవణం చేసిన అనంతరం పరీక్షిత్తు పొందిన ముక్తి, భాగవత మహిమకు శాశ్వత సాక్ష్యమని పేర్కొన్నారు.ఈ సప్తాహ కథా జ్ఞాన యజ్ఞం భాగవతం కేవలం పౌరాణిక గ్రంథం కాదని, జీవన మార్గదర్శి అని స్పష్టంచేసింది. భక్తి ద్వారా జ్ఞానం, జ్ఞానం ద్వారా వైరాగ్యం, వైరాగ్యం ద్వారా ముక్తిఈ ఆధ్యాత్మిక పథాన్ని భాగవతం చూపుతుందని ప్రవచనం సమగ్రంగా వివరించింది. కాశిజ్జల రాజేశ్వర శాస్త్రి,శివరామ శాస్త్రి స్మృతికి అంకితమైన ఈ యజ్ఞం,వారి ఆధ్యాత్మిక వారసత్వాన్ని సజీవంగా నిలిపింది. శ్రవణం,మననం, నిధిధ్యాసనాల ద్వారా భగవత్ స్ఫురణను పొందే దిశగా భక్తులను ప్రేరేపిస్తూ,ఈ భాగవత సప్తాహం ఆధ్యాత్మిక చైతన్యానికి దీపస్తంభంలా నిలిచింది.



## స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం ఫ్లాగ్ మార్చ్

**-మెట్‌పల్లి డీఎస్పీ రాములు**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల,ఫిబ్రవరి 6 :** ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని మెట్పల్లి డిఎస్పీ రాములు కోరారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా మెట్ పల్లి డిఎస్పీ రాములు మాట్లాడుతూ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలంతా ఎన్నికల సమయంలో పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో సిఐలు అనిల్ కుమార్, సురేష్ బాబు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హుజురాబాద్ జడ్పీహెచ్ఎస్‌లో.. పిఆర్టియు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ కె వెంకటేష్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 6 :** హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు తెలంగాణ 2026 క్యాలెండర్ను యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్కే వెంకటేష్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను చదువుకున్న పాఠశాలలోనే ఈ కార్యక్రమానికి హాజరు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నాడు వేలాదిమంది విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఉద్యోగులకు పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డీఈలను విడుదల చేయాలని, నగదు రహిత వైద్యం కార్పోరేట్ ఆసుపత్రుల్లో అందించాలని, కామన్ సర్వీసు రూల్స్ అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, రిటైర్మెంట్ అయిన రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన డబ్బులను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. ఉమ్మడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను మినహాయించాలని, మాడల్ పాఠశాల విద్యార్థులకు 010 పద్దు కింద ట్రెజరీ నుండి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలకు నియమించాలని ప్రీ ప్రైమరీ ఇన్స్టక్టర్లను నియమించాలని ప్రమోషన్లు బదిలీలు ప్రతి వేసవిలో చేపట్టాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రొంటాల సుహాసినికి పెరుగుతున్న మద్దతు





**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 6 :** హుజురాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని 30 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి రొంటాల సుహాసిని కి మద్దతు క్రమంగా పెరుగుతోంది. నిజానికి సుహాసిని రాజకీయాలకు కొత్త. సుహాసిని కుటుంబ సభ్యులంతా ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నారు. ఆమె ఉన్నత విద్యావంతురాలిగా ఉంది. ఎం ఫార్మసీ పూర్తి చేసింది. సుహాసిని సోదరుడు పోలీస్ శాఖలో డిసిపి హోదాలో ఉన్నత స్థానంలో ఉన్నట్టు తెలుస్తోంది. కుటుంబ సభ్యులతో పాటు వార్డు ప్రజల ప్రోత్సాహంతో ఆమె బరిలో నిలిచింది. మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్ సి మహిళలకు రిజర్వు కావడంతో.. కాంగ్రెస్ అధిక స్థానాలను సాధిస్తే ఆమెకు చైర్మన్ అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ ప్రోత్సాహంతో మద్దతుతో ఆమె ప్రచారాలలో దూసుకుపోతున్నారు. వార్డు ప్రజలను ఇంటింటికి తిరిగి కలుస్తూ ముందుకు వెళ్తున్నారు. తనకు అవకాశం ఇస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, వార్డు ప్రజలను తన సొంత కుటుంబ సభ్యుల మాదిరిగా చూసుకుంటానని హామీ ఇస్తున్నారు. అన్ని వీధుల్లో రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తానని, ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ పని చేస్తానని ఆమె హామీ ఇస్తున్నారు. పట్టణంలో చాలా వార్డుల్లో ఇప్పటికే రాజకీయాల్లో ఉన్నవారు పోటీ చేస్తుండగా 30వ వార్డులో మాత్రం సుహాసిని కొత్త అభ్యర్థిగా,విద్యావంతురాలిగా ప్రచారం లో అందరినీ ఆకర్షిస్తున్నారు.

# మహిళల రక్షణకే షీ టీమ్‌లు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 6 :** మహిళల రక్షణకే షీ టీంలు పనిచేస్తున్నాయి అని మహిళా షీ టీం ఎస్సై లావణ్య అన్నారు.శుక్రవారం రామగుండం సి.పిఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు, గోదావరిఖని, సప్తగిరి కాలనీ లోని శ్రీ చైతన్య స్కూల్, విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్,అనగా డ్రగ్స్ మరియు చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని,అమ్మాయిల జోలికి వెళ్తే ఎలాంటి చెర్యలు తీసుకోబడుతాయనీ తెలిపారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే,బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక,సురేష్, స్నేహలత,మరియు,ప్రిన్సిపాల్ శివ కీర్తి మరియు డీన్ అనీల్,ఇంచార్జ్‌లు స్వప్న, పూజలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 6 :** మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,శాంతినగర్‌లోని పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఎస్సైలు,సీఐలు,ఏసీపీలు, డీసీపీతో సమావేశమై ఎన్నికల నిర్వహణపై చర్చించి అవసరమైన ఆదేశాలు,సూచనలు జారీ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమైనవని,ప్రతి ఓటరు ఎలాంటి భయం,ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో భద్రతా చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ,పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీలక్ష్మి నరసింహ స్వామి రథోత్సవం

**చురకలు విలేకరి,బీర్పూర్, ఫిబ్రవరి 6 :** బీర్ పూర్ మండల కేంద్రంలో కొలువైన శ్రీలక్ష్మి నరసింహస్వామి రథత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.గత వారంరోజుల నుండి జాతర ప్రారంభమై శుక్రవారం రథోత్సవం నిర్వహించారు. గుట్టపై నుండి స్వామి వారిని మేళ తాళలతో రథం పైన జాతర మైదానంలో స్వామి వారిని ఊరేగింపుగా తీసుకెళ్లి రథోత్సవం నిర్వహించారు.రథోత్సవ కార్యక్రమంలో పూజారులు పెద్ద సంతోష్‌చార్యులు,చిన్న సంతోష్ చార్యులు మధుచార్యులు,ఆలయ ఈ వో శ్రీనివాస్,ఆలయ చైర్మన్ శ్రీనివాస్,ధర్మ కర్తలు,నాయకులు,సర్పంచ్ హరీష్, వివిధ గ్రామాలనాయకులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే తమ మొదటి లక్ష్యం

**-ఇసుక రవాణా చేసే లారీలకు సరైన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసుకోవాలి**

**-వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి**




**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 06 :** వీణవంక మండల ప్రజల భద్రతే తమ మొదటి లక్ష్యమని వీణవంక పోలీస్ అధికారి ఆవుల తిరుపతి స్పష్టం చేశారు.రోడ్ భద్రతను దృష్టిలో ఉంచుకొని వీణవంక మండలంలో నెలకొన్న సమస్యలపై స్పందించిన ఆయన, ఈ విషయాన్ని టీజీ ఎండీ సి కరీంనగర్ అధికారులకు ఇప్పటికే తెలియజేశామని తెలిపారు.ఇసుక రీచ్‌ల నుంచి భారీ వాహనాల నిరంతర రాకపోకల కారణంగా రహదారులపై తీవ్రమైన దుమ్ము లేచి పరిసర ప్రాంతాలు పూర్తిగా దుమ్ముతో కప్పబడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పక్కన ఉన్న పంటలపై దుమ్ము కూర్చడంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితి ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పుగా మారుతోందని పేర్కొన్నారు.అదేవిధంగా,ఇసుక రవాణా చేసే లారీలకు సరైన పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో లారీలు రోడ్డుపక్కనే నిలిపివేయాల్సి వస్తోంది.దీని వల్ల సాధారణ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రజా భద్రత, రైతుల హితం,రహదారి సౌకర్యం దృష్టిలో ఉంచుకొని కింది చర్యలు తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను కోరినట్లు తెలిపారు.ఇసుక రీచ్‌ల సమీపంలో లారీలకు తగిన పార్కింగ్ స్థలాలు తక్షణమే ఏర్పాటు చేయాలి.రోడ్డుపై దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించేందుకు రోజుకు కనీసం మూడు సార్లు నీటిని చల్లే విధంగా చర్యలు తీసుకోవాలి.ట్రాఫిక్ అంతరాయం లేకుండా రవాణా సక్రమంగా సాగేలా కఠిన పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి.ప్రజల ప్రాణాలు, రైతుల జీవనోపాధి,రహదారి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని ఆవుల తిరుపతి స్పష్టం చేశారు.


## తాటి చెట్టు పైన గీత కార్మికుడు మృతి

**-జిల్లెల్ల గ్రామంలో విషాదం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 06 :** ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైన గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే...తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సాయిలి కిషన్ అనే గీత కార్మికుడు రోజువారి వృత్తి పనుల్లో భాగంగా కళ్ళు గీసేందుకు తాడిచెట్టు ఎక్కాడు. ఈ క్రమంలో మోకూ జారి పోవడంతో తలకిందులుగా వేలాడిన గీత కార్మికుడు చెట్టుపైనే ప్రాణాలు వదలాడు.తోటి గీత కార్మికులు గమనించినప్పటికీ పరిస్థితి చేయిదాటి పోయింది.గీత కార్మికుడి మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. గీతా కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 6 :** గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ జంగిలి పోచాలు తెలిపారు.కమాన్‌పూర్ మండలంలోని గుండారం,రాజాపూర్ గ్రామాల్లో దోమల నివారణకు ఈ ఫాగింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు.అలాగే తమ పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని దోమల పెరుగుదల ఉండదని పేర్కొన్నారు.అలాగే మురికి కాల్ వెళ్లొ చేత చెదారం వేయకుండా గ్రామపంచాయతీ ట్రాక్టర్లో వేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్, ఒకటో వార్డ్ సభ్యుడు బొడ్డు రవి కారోబార్ రాచకొండ భీమరాజు ఉన్నారు.

# జిల్లాలను సాధించుకున్న కాంగ్రెస్ జిల్లాలకు వ్యతిరేకం కానే కాదు

**-ఓట్ల కోసం తుపాకీ రామని మాటలు కట్టిపెట్టు కేటీఆర్**

**-డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని డబ్బా ఇల్లు కూడా ఇవ్వలేదు**

**-చేనేత కార్మికుల ఓట్లతో గెలిచిన కేటీఆర్ వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిండు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 06 :** మున్సిపాలిటీలకు జరుగుతున్న ఎన్నికల్లో ఓట్లను దండుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే జిల్లాలు రద్ద అవుతాయని సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ కుట్రపూరితంగా తుపాకి రామని మాటలు మాట్లాడుతున్నారని జిల్లాలను సాధించుకున్న కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కానే కాదని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి స్పష్టం చేశారు. సిరిసిల్ల మునిసిపాలిటీ 20వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు .20 వార్డు కాంగ్రెస్పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఇప్పపూల లక్ష్మన్కు చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూములు ఇస్తామని చెప్పి ఒక్క డబ్బా బెడ్రూం కూడా ఇవ్వలేదని ఆయన దుయ్యబట్టారు.రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల మున్సిపాలిటీలో 900 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు రెండవ విడత కూడా మరో 900 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు.చేనేత కార్మికుల ఓట్లతో గెలిచిన కేటీఆర్ చేనేత కార్మికుల ఆత్మగౌరవాణి దెబ్బతీసిండని 375కోట్ల రూపాయల అప్పులు చేస్తే మిత్తితో సహా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి చెల్లించడం జరిగిందన్నారు.బతుకమ్మ చీరల పేరిట మహిళలను మోసం చేసి కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు.బతుకమ్మ చీరలను చేనులకాడా బెదురు పెట్టుకోడానికి , స్టీల్ గిన్నెలకు అమ్ముకోవడం నిజామా?కాదా? అని మహిళలను ఆయన ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి మహిళల ఆత్మగౌరవం నిలిపే విధంగా ఇందిరమ్మ శ్రీ మహిళా శక్తి చీరలను మహిళలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి 9వేల 200 కోట్ల రూపాయల బస్సు చార్జీలను రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్టీసీకి చెల్లించడం జరిగిందన్నారు.పేదవారు కూడా సుఖంగా నిద్రించడానికి 200 యూనిట్ల కరెంటుఉచితంగా అందజేస్తూ సుమారు 3వేల 500 కోట్లు ప్రభుత్వం విద్యుత్ సమస్థకు కట్టిందన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో సిఎం రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందనిపెట్రోలు బంకులు విత్తన, ఎరువుల విక్రయ కేంద్రాలు రైస్ మిల్లులు సోలార్ విద్యుత్ కేంద్రాలు మహిళా సంఘాల ద్వారా మహిళలకే కేటాయించడం జరుగుతుందన్నారు, పదేళ్ల కెసిఆర్ పాలనలో రిటర్మెంట్ తప్ప రిక్రూట్మెంట్ జరగలేదని నిరుద్యో గాలకు ఉద్యోగాలు లేకపోయినా కేసిఆర్ ఇంట్లో నలుగురికి ఉద్యోగాలు వచ్చాయ ని గుర్తు చేశారు ,కెసిఆర్ హాయంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేకపోయినా రెండు సంవత్సరాల రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డులు సన్నబియ్యం ఇస్తున్న మాట వాస్తవమా కాదా అని ఆయన ఓటర్లను ప్రశ్నించారు.పెద్దవారితో సమానంగా పేదవారు కూడా సన్న బియ్యం అన్నం సంతృప్తిగా తినాలని సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తో సహా ఎంగిలి మెతుకులు తినే కొందరు బిఆర్ఎస్ నాయకులు దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లు అవినీతి అక్రమాలకు పాల్పడి తిన్నారని దోసుకొని దాసుకొని తిన్నారని ఆయన దుయ్యబట్టారు పదేళ్ల బిఆర్ఎస్, పాలన రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన ఏవిధంగా ఉందో ఆలోచన చేసి సిరిసిల్ల మునిసిపాలిటీలో సిరిసిల్ల ఓటర్లు కాంగ్రెస్పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ జిల్లా నాయకులు చక్రధర్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో చేస్తున్నా పనులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు, ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మణ్,మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డం నరసయ్య,బొప్పా దేవయ్య, ఏఎంసీ ప్రెసిడెంట్ డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్,ఎల్లారెడ్డిపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి నంది కిషన్ గుర్రాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు,ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంగన్వాడీ ఆధ్వర్యంలో గర్భిణీ, బాలింతలకు పోషకాహారంపై అవగాహన



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఫిబ్రవరి 06 :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజక వర్గం మెట్టుపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం కోమటికొండాపూర్ గ్రామంలో అంగ న్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అన్నప్రాసన కార్యక్రమంతో పాటు గర్భిణీలు బాలింతలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా అంగన్వాడీ సిబ్బంది గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన పోషకా హారం ఆరోగ్య సంరక్షణ విధానాలపై వివరించారు.పిల్లల ఆరోగ్యాభివృద్ధికి సమతుల ఆహారం ఎంత ముఖ్యమో తెలియజేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోమటి కొండాపూర్ సర్పంచ్ కొప్పెల పద్మజ వెంకట్ హాజరై మాట్లా డారు యూపీఎస్ కోమటి కొండాపూర్ ప్రధాన ఉపాధ్యాయురాలు సుధారాణి ఉపాధ్యాయులు అల్లకట్టు సత్యనారా యణ వేణుగోపాల్ నర్మదా జ్యోత్స్న మేడం అంగన్వాడీ టీచర్లు స్వరూపరాణి సుమలత ఆశా వర్కర్లు పద్మ వసంత పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గర్భిణీలు పిల్లల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వార్డుల్లో పర్యటించిన వ్యయ పరిశీలకులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 6 :** మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు డి.శ్రీనివాస్ శుక్రవారం జగిత్యాల పట్టణంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా పట్టణం లోని 1,2,26 వార్డులు,ఇతర ప్రాంతాల ను ఆయన పరిశీలించారు. విద్యుత్ స్తంభాలపై ఏర్పాటు చేసిఅనధికార ప్రచార పోస్టర్లు, ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. పబ్లిక్ ప్రాపర్టీపై ఉన్న ప్రచార సామగ్రిని మునిసిపల్ సిబ్బందితో తొలగించారు. పబ్లిక్ స్థలాల్లో ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా ఉన్న ప్రచారాలను గుర్తించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రచార ఖర్చులపై నిరంతర పర్యవేక్ష చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పర్యవేక్షణ బృందాలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో నిబంధనలు అందరూ తప్పనిసరిగా పాటించాలన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ఈ నెల 9నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించాలి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 06 :** సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 202628 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు.అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## ఘనంగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు "దొమ్మాటి" జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 06 :** ఎల్లారెడ్డిపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి, నంది కిషన్, గుండాడి రాంరెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, వంగ శ్రీకాంత్ రెడ్డి, రాజన్నపేట సర్పంచ్ బాపురెడ్డి మాదాసు బాబు, ఉప్పుల రవి, మెండే శ్రీనివాస్ యాదవ్ తదితరులు కలిసి కేక్ కట్ చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నిండు నూరేళ్లు మరెన్నో జన్మ దినోత్సవాలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఫిబ్రవరి 6 :** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యం పై ఆరోగ్య శాఖ వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. శుక్రవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో వి హెచ్ ఎస్ ఎన్ సి సమావేశంలో పాల్గొని సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రం చుట్టు పక్కల పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శారద మాట్లాడుతూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు తిరుగుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన వాటిపై వివరించాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ దేవేందర్,ఆశా వర్కర్లు,ప్రజలు పాల్గొన్నారు.

# ఆలయంలో దొంగతనం కేసులో భార్యాభర్తల అరెస్టు

**-బంగారు-వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం**
**-వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘు చందర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 6 :** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధరూర్ క్యాంప్ లో ఉన్న కోదండ రామాలయంలో ఫిబ్రవరి 3న అర్ధరాత్రి సమయంలో ఆలయ తాళం పగలగొట్టి దేవుడికి సంబంధించిన బంగారు,వెండి ఆభరణాలు మరియు హుండీలోని నగదును దొంగిలించిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ.4,357 నగదుతో పాటు దేవుడికి సంబంధించిన బంగారు మరియు వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై ఆలయ పూజారి సముద్రాల జగన్మోహన్ చారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్సై ఎం. సుప్రియ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా శుక్రవారం కరీంనగర్ రోడ్లోని రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా, పంచుల సమక్షంలో వారిని విచారించారు. విచారణలో నిందితులైన వడ్లూరి నాగరాజు, అతని భార్య వడ్లూరి రజితలు జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన వారని, వారు ఆలయంలో జరిగిన దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. ప్రజల ఆస్తుల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇటువంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా 100కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు బిగ్ షాక్..

# కాంగ్రెస్‌లోకి 6వ వార్డు మాజీ కౌన్సిలర్

**-పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయ రమణారావు**
**-మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే.**
**1,5,13,14,15,16,17,18,32,33,34,35,36 వార్డుల్లో ప్రచారం**
**-కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి చేసే బాధ్యత నాది.**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 6 :** మున్సిపల్ ఎన్నికల కు ముందు బిఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. 6వ వార్డు మాజీ కౌన్సిలర్ పెద్ది గీతాంజలి వెంకటేష్ గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి హస్తం తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండా అని, మెజార్టీ కౌన్సిలర్ స్థానాలను కైవసం చేసుకోబోతున్నామన్నారు. ఆర్యవైశ్యులందరూ ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారన్నారు.రాబోయే రోజుల్లో ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంట రమేష్,మాదూరి వినోద్, ఇల్లందుల రజనికృష్ణమూర్తి,ఆర్యవైశ్య సంఘం నాయకులు మంచాల వర ప్రసాద్,నార్ల నాగభూషణం, కొమురవెల్లి జయప్రకాష్,వెలిశాల రాజు,గిరి,సతీష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.



**మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే ప్రచారం.**



పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ మైదానంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మార్నింగ్ వాక్ చేశారు. వాకర్స్ తో ఆప్యాయంగా వాకింగ్ చేస్తూ మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం వాకర్స్ కృషి చేయాలని తెలిపారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలో 1 వవార్డు పూరెళ్ళ శైలజ,5వ వార్డు గుజ్జుల కుమారస్వామి,13వ వార్డు పాగాల శ్రీకాంత్,14వ వార్డు మహమ్మద్ అస్లం పర్వేజ్,15వ వార్డు నేత్తెట్ల కొమురయ్య ఏకుమార్, 16వ వార్డు నాంసాని శ్రీనివాస్, 17వ వార్డు తోట ఫణిందర్,18వ వార్డు భూతగడ్డ సంపత్,32వ వార్డు తిర్రి శ్రీలత, 33 వ వార్డు భూతగడ్డ స్వప్న,34వ వార్డు యం.డి.ఎ అష్రాఫ్ షరీఫ్,35వ వార్డు దేవనంది రమాదేవి,36వ వార్డు ముస్కాన్ నాజ్ లకు మద్దతుగా ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశాల్లో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించండని ప్రజలను కోరారు. పెద్దపల్లి పట్టణంలో అన్ని వార్డుల్లో అన్ని రకాల వసతులను కల్పిస్తూ అభివృద్ధి, సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, జీరో వడ్డీ రుణాలు,రైతు రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, ఉచిత సన్న బియ్యం పంపిణీ, అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా దూసుకుపోతోందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పేదలకు, రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని గుర్తు చేశారు.ఎన్నికలు రాగానే బిఆర్ఎస్,బీజేపీ పార్టీల నాయకులు ఓట్లకోసం తిరుగుతారని,వారి మాయమాటలకు ప్రజలు ఎవరూ మోసపోవద్దని కోరారు. ఓట్ల సమయంలో వచ్చే బిఆర్ఎస్, బీజేపీ పార్టీల వారిని ప్రజలు తరిమికొడతారని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించి కౌన్సిల్ కు పంపిస్తే అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు. ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు వార్డుల ప్రజలు, పెద్ద సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బొప్పాపూర్ బైపాస్ రోడ్డులో ప్రతి శుక్రవారం గొర్ల మేకల అంగడి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 06 :** ఎల్లారెడ్డిట,గంభీరావుపేట వీర్నపల్లి మండలలా పరిసర గ్రామాల ప్రజలకు యాదవసంఘాల సోదరులకు ,గొర్ల మేకల బ్యారం చేసే వారికీ ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లోని బైపాస్ రోడ్డులో ప్రతి శుక్రవారం గొర్ల మేకల అంగడి నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి తెలిపారు.అంగడి తేదీ:06/02/2026 నుండి ప్రారంభం అవుతుంది కావున వివాహది శుభాకార్యలకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా అందుబాటులో ఉండే విదంగా మన రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో గొర్ల అంగడి నిర్వహించడం జరుగుతుంది.ఎల్లారెడ్డిపేట,గంభీరావుపేట మరియు వీర్నపల్లి మండల పరిసర గ్రామాలవారు వినియోగించుకోవాలని వారు కోరారు.

## హుజురాబాద్ ఆరవ వార్డులో.. బండ సింధుజ జోరు..



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 6 :** హుజురాబాద్ మునిసి పాలిటీ పరిధిలోని ఆరవ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి బండ సింధుజ ప్రచారంలో దూసుకుపోతోంది. పట్టణంలో ముఖ్యమైన వార్డుగా ఇక్కడి ప్రచారం పట్టణంలోనే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.ఇంటింటికి తిరిగి ఓటు వేయాలని అభ్యర్థిస్తోంది. డిగ్రీ చదివిన మహిళగా తానుబరిలో ఉన్నానని,తనను ఆశీర్వదించాలని వార్డులో సమస్యలను పరిష్కరిస్తానని ఆమె చెబుతోంది.ఇంటింటికి తిరిగి బొట్టు పెడుతూ.. మహిళలను పిల్లలను పెద్దలను కలుస్తూ ఆమె ఓట్లు అభ్యర్థిస్తున్న తీరు అందరినీ ఆకట్టుకుంటుంది.అభివృద్ధిపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,ప్రజా ప్రతినిధుల సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపింది.గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రచారంలో ఆమె వెంట పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొంటున్నారు.

**తెర వెనుక మంత్రాంగం**

బండ సింధుజ తండ్రి బండ శ్రీనివాస్ గతంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. హుజురాబాద్ రాజకీయ వేదికపై గత 40 ఏళ్లుగా విద్యార్థి దశనుండే క్రియాశీల రాజకీయాల్లో ఉన్నారు. తన కుమార్తె సింధుజ గెలుపు కోసం ఆయన రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. బండ సింధుజ గెలుపు దాదాపుగా ఖరారు అయినట్టుగా ప్రచారం జరుగుతోంది.

## మంథని మున్సిపాలిటీ హస్తగతం ఖాయం

**-ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 6 :** మంథని మున్సిపాలిటీ హస్తగతం ఖాయమని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు.శుక్రవారం మంతని మున్సిపాలిటీలోని ఏడవ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి జంబోజు శ్రీమతి సమ్మయ్య తరపున ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంథని నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులే నేడు మంథని లోని 13కౌన్సిలర్లు పూర్తిస్థాయిలో గెలుపొందడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులే నేడు గెలుపుకు నాంది పలుకుతు న్నాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్,మంథని ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మంథని మాజీ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమతోపాటు భారీ ఎత్తున నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొబైల్ రికవరీలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు జాతీయ కీర్తి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 06 :** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు మొబైల్ ఫోన్ రికవరీలో దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించి విశిష్ట ఘనతను తమ ఖాతాలో వేసుకున్నారు. CEIR (Central Equipment Identity Register) వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ 78 శాతం మొబైల్ రికవరీ రేటు సాధించి, దక్షిణాది రాష్ట్రాలలో ప్రథమ స్థానంలో నిలవడం జిల్లా పోలీస్ యంత్రాంగం గర్వకారణమైన విజయం సాధించారు. జిల్లాలో వివిధ సందర్భాల్లో పోగొట్టు కున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లపై వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,డిజిటల్ ట్రాకింగ్ విధానాలు, CEIR అప్లికేషన్‌ను సమర్థంగా ఉపయోగించడం ద్వారా ఇప్పటివరకు మొత్తం 2,286 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేస్తూ 78 శాతం రికవరీ రేటు సాధించడం విశేషం.ఈ అద్భుతమైన పనితీరుతో దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానాన్ని సాధించింది.ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్,గారు జిల్లా పోలీస్ అధికారులను అభినందిస్తూ ప్రశంసలు కురిపించి,హర్షం వ్యక్తం చేశారు. మొబైల్ రికవరీలో అత్యుత్తమ



ప్రతిభ కనబర్చినందుకు భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్‌శాఖ (Department of Telecommunications),న్యూఢిల్లీ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా లెవెల్‌లో మొదటి స్థానం జిల్లా పోలీసులకు దక్కడం గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ నెల 12వ తేదీన కేరళ లోని ఎర్నాకులంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సదస్సుకు జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే గారు హాజరై,CEIR ద్వారా మొబైల్ ఫోన్ రికవరీలో అనుసరించిన ఉత్తమ విధానాలు,కార్యాచరణ వ్యూహాలు,విజయవంతమైన అనుభవాలను కాన్ఫరెన్స్‌లో వివరించి అవార్డును స్వీకరించనున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ,మొబైల్ ఫోన్ రికవరీలో ఆల్ ఇండియా స్థాయిలో గుర్తింపు రావడం,దక్షిణాది రాష్ట్రాలలో మొదటి స్థానం సాధించడం తెలంగాణ పోలీసుల పనితీరు,నిబద్ధతకు నిదర్శనం అని పేర్కొన్నారు.ఫిర్యాదులు అందిన వెంటనే బాధ్యతాయుతంగా, తక్షణ స్పందనతో వ్యవహరించడం, CEIRవంటి ఆధునిక డిజిటల్ వ్యవస్థలను పూర్తి స్థాయిలో వినియోగించడం,సాంకేతిక నైపుణ్యంతో ట్రాకింగ్ నిర్వహించడం వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా తక్షణమే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు CEIRపోర్టల్ సేవలను వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. మొబైల్ ఫోన్ రికవరీలో విశేష ప్రతిభ కనబర్చిన ఐటీ కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్,కానిస్టేబుల్ తిరుమలేష్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావం,నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన, పారదర్శకమైన పోలీస్ సేవలను అందించడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగిస్తూ,ప్రజల నమ్మకాన్ని బలపరచే విధంగా పోలీస్ శాఖ ముందుకు సాగుతుందని ఎస్పీ తెలిపారు.



# నాలుగోసారి విజయం దిశగా పరుగులు




**-విజయబావుటాకు సిద్ధమవుతున్న నలుగురు కౌన్సిలర్లు**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఫిబ్రవరి 6 :** ఒకసారి కౌన్సిలర్గా గెలవడమంటేనే.. పెద్ద విషయం. ఒక్కోసారి పెద్దగా పేరున్న, పలుకుబడి ఉన్న వ్యక్తులు కూడా స్థానిక పోరులో ఓడిపోవడం జరుగుతుంది.గల్లీ రాజకీయాలు వేరు.నియోజకవర్గ రాజకీయాలు వేరు.అలాంటిది హుజురాబాద్లో ముగ్గురు కౌన్సిలర్లు నాలుగోసారి విజయం కోసం పరుగులు తీస్తున్నారు. వీరిలో 26వ వార్డుకు చెందిన కేశిరెడ్డి లావణ్య ఉండగా..25 వ వార్డునుండి వెన్నంపల్లి లావణ్య కిషన్,29వ వార్డులో ముక్క రమేష్ పోటీ చేస్తున్నారు. ప్రతాప తిరుమల్ రెడ్డి, వెన్నంపల్లి కిషన్ ఇరువురూ గతంలో మూడు సార్లు గెలుపొందాడు.కానీ ఈ సారి రిజర్వేషన్ కలిసిరాక పోవడంతో తిరుమల్ రెడ్డి సతీమణి తార, కిషన్ సతీమణి లావణ్య ఇద్దరూ పోటీలో నిలిచారు.ఈ సారి ఎన్నికల్లో గెలుపొందితే..వారి కుటుంబం వరుసగా నాలుగోసారి విజయం సాధించినట్ల వుతుంది.ఐతే నాలుగోసారి పోటీ చేస్తున్న వీరికి విజయావకాశాలు మెండుగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.అందరి దృష్టి ఈ నాలుగు స్థానాలపైనే ఉంది.




# మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపిలకు బుద్ధి చెప్పండి

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**
**-హుజురాబాద్లో ఎన్నికల ప్రచార సభల్లో ప్రసంగించిన కౌశిక్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 6 :** ఎన్నో ఎన్నికల హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ బిజెపి పార్టీలకు మునిసిపల్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. హుజురాబాద్ పట్టణంలోని గాంధీనగర్, డీసీఎంఎస్ కాంప్లెక్స్, ఇందిరా మార్గంలో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఎన్నికల హామీలు ఇచ్చిందని.. కానీ ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. నాడు కెసిఆర్ హయాంలోనే సూపర్ బజార్ రోడ్డు సూపర్ గా చేశామని, ఇంటింటికీ నల్లాలు ఇచ్చామని, అన్ని సమస్యలు పరిష్కరించామని తెలిపారు. తాము వేసిన రోడ్లపైనే వాళ్ళు సభలు పెట్టి తమను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. తాను ఎన్నికల హామీల గురించి ప్రశ్నిస్తుంటే తనను కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు. ఇటీవల వీణవంకలో సమ్మక్క జాతరలో తనను, తన భార్యను, కుమార్తెను అడ్డుకున్నారని



అన్నారు. తనపై కేసులు పెట్టి తన నోరు మూయించాలని చూస్తున్నారని కానీ ప్రజల కోసం ఎప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. వికలాంగులకు పింఛన్లు పెంచలేదని వృద్ధులకు పింఛన్లు ఇవ్వలేదని రైతుబంధు ఇవ్వలేదని కనీసం రైతులకు యూరియా కూడా ఇవ్వలేదని ఆయన అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన వ విజ్ఞప్తి చేశారు. కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందున తమను కేసులతో బెదిరించాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పెట్టే అక్రమి కేసులకు భయపడేది లేదని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటారని తెలిపారు. 2023 ఎన్నికల్లో తమను హుజురాబాద్ ప్రజలు ఆశీర్వదించారని వారి రుణం తీర్చుకోలేంటిదని అన్నారు. ఎన్నికల ప్రచారంలో.. బిఆర్ఎస్ అభ్యర్థులు బండ సింధుజ, కేసిరెడ్డి లావణ్య, కుమారస్వామి, గోవర్ధన్, తాళ్లపల్లి రజిత, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలతో నృత్యం చేస్తూ కౌశిక్ రెడ్డి అందరిని ఆకర్షించే ప్రయత్నం చేశారు. కార్యకర్తల్లో, ప్రజల్లో జోష్ నింపారు.



# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి



**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 06 :** ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి) 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఇంచార్జి కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచి 4046 మంది, సెకండ్ ఇయర్ నుంచి 4060 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.పరీక్షలు ఉదయం 09.00గంటల నుంచి 12.00గంటల వరకు నిర్వహిస్తారని వెల్లడించారు.విద్యార్థుల హాల్ టికెట్లు సిద్ధం అవుతున్నాయని వివరించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఫ్లయింగ్,సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు.మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు వేణు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.